# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 12 | ఏప్రిల్ | 2024 పేజీలు: 9


కొనుగోలు కేంద్రాలలో రైతులకు

## అన్ని వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



5



# జ్యోతిరావు పూలే ఆశయాలను గౌరవిద్దాం

జ్యోతిరావు పూలే ఆశయాలను గౌరవిద్దాం

సామాజిక చైతన్యాన్ని కలిగించిన గొప్ప వ్యక్తి

స్త్రీలు విద్యావంతులు కావలని కృషి చేసిన మహనీయుడు

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు పిలుపునిచ్చారు.స్త్రీలు విద్యావంతులు కావాలని పాఠశాలలను పెట్టి విద్య నేర్పిన మహనీయుడని అన్నారు.గురువారం మహత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఎంజీ రోడ్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే ..మిగతా 2లో

# ఘనంగా రంజాన్

భక్తిశ్రద్ధలతో ఈద్గాల వద్ద ప్రార్థన

పలు ఈద్గాల వద్ద పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, ఏప్రిల్ 11, ( ప్రజా జ్యోతి ): పవిత్ర రంజాన్ పర్వదినాన్ని గురువారం మిర్యాలగూడ డివిజన్లో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలోని ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు అలాయ్ బాలాయ్ చెప్పుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం స్నేహితులను బంధువులను ఇంటికి ..మిగతా 2లో

# ప్రేమ, శాంతి, సామరస్యాలను పెంపొందించేదే రంజాన్మాసం



మౌలానా తౌసిఫ్, మౌలానా ఫేరోజ్‌జి

భువనగిరిలో ఘనంగా

ఈద్- ఉల్-ఫీతర్ వేడుకలు

ఈద్గా ఆవరణలో ప్రత్యేక ఈద్ నమాజ్ చేసిన

ముస్లిం సోదరులు

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన

పలు పార్టీల నేతలు

2



# జ్యోతిరావు పూలే ఆశయాలను గౌరవిద్దాం



మొదటి పేజీ తరువాయి...

సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు.మహిళలు చదువుతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి జ్యోతిబాపూలే మహిళల చదువు కోసం స్వయంగా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు చదువు నేర్పించాడని తెలిపారు.అణగారిన వర్గాల వారికి సమాన హక్కులు,అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం పూలే కృషి చేశారన్నారు.సమాజంలో అసమానతలను నిర్మూలించేం దుకు అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అంటరానితనం, నిరక్షరాస్యత,కుల వివక్షపై శతాబ్దం కిత్రమే పూలే ఉద్యమాలు నిర్వహించారన్నారు. సాంఘిక సమానత్వం కోసం కృషి చేశారన్నారు.మనిషిని మనిషిగా గౌరవించాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని నమ్మిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజ,జడ్పీ సీఈవో వివి అప్పారావు,డిఎస్ఓ మోహన్ బాబు,ఎస్సీ అభివృద్ధి అధికారి లత,మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీష్ రెడ్డి,జడ్పీ సీఈవో కిషన్,తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ జనరల్ సెక్రెటరీ దున్న శ్యామ్,కలెక్టరేట్ ఏవో మధుసూదన్ రెడ్డి ఆర్డిఓ వేణుమాధవ్,తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి,డిఎల్పిఓ ఎస్తేర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమ,శాంతి,సామరస్యాలను పెంపొందించేదే

# 'రంజాన్'మాసం

భువనగిరి,ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి జిల్లా కేంద్రమైన భువన గిరి పట్టణంలో గురువారం ముస్లిం సోదరులు రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పట్టణ శివారులోని పాత,ఈద్గా ఆవరణలో మౌలానా తౌసిఫ్,చెరువు కట్ట సమీపంలో,గల నూతన ఈద్గా ఆవరణలో మౌలానా ఫెరోజ్ లు ప్రత్యేక ఈద్ నమాజును పాటించారు.ఈ సందర్భంగా వారు ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ బోధనలు, రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షల విశిష్టతను గూర్చి సమగ్రంగా వివరించారు. రంజాన్ మాసంలో నిష్ఠగా 30 రోజులపాటు,ఉపవాసాలు పాటించే వారిని అల్లాహ్ ఎంతగానో ప్రేమిస్తాడని అన్నారు.అలాంటి వారికోసం స్వర్గాన్ని ఏడాదిపాటు ముస్తాబు చేస్తాడని,కడుపు మాడ్చుకుని ఆత్మ కు పుష్టిగా ఆధ్యాత్మిక ఆహారాన్ని అందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశమన్నారు. మనలోని దుర్గుణాలను త్యజించి,నైతిక విలువలను పెంపొందించుకోవాలని, ఉత్తమ మార్గానికి దారితీసే కీలక మలుపు ఈ పండుగ ద్వారా సాధ్యమౌతుందన్నారు.రంజాన్ పరి మళాలను ఈ నెలలో రాసుకుంటే ఆ ప్రభావం తక్కిన 11,నెలలూ గుబాళిస్తుందని తెలిపారు.ప్రేమ,శాంతి, సామరస్యాలను పెంపొందించే రంజాన్ విలువలను ఈ నెలకే పరిమితం చేయకుండా ఏడాదంతా అలవరచు కుంటే జీవతంప్రకాశవంతమౌతుందన్నారు.పేదరికం లో మగ్గుతున్న తోటి వారిని ఆదుకోవాలన్న సామాజిక స్పృహను ఈ ఉపవాసాలు తట్టిలేపుతాయని సూచించారు.ఇఫ్తార్ విందు ఇవ్వడం కూడ ఉపవాసంతో సమానమనే నమ్మకం ఉందన్నారు.రంజాన్ నెలలో చేసే ప్రతి మంచి పనికీ 70రెట్ల పుణ్యఫలం లభిస్తుందన్న నమ్మకంతో జకాత్ దానాలను చేస్తారని,ఈ దానాలకు పేద బంధువులు అర్హులని ఖురాన్ పేర్కొంటుందని వివరించారు. బంధువుల హక్కులకు రక్షణగా నిలవాలన్న స్పృహ రంజాన్ నేర్పిస్తుందన్నారు.మనలోని దుర్గుణాలను త్యజించి, నైతిక విలువలను పెంపొందిం చుకుంటు ఉత్తమ మార్గానికి దారి తీసే కీలక మలుపు ఈ పండుగ ద్వారా సాధ్యమౌతుందని ఖురాన్ తెలియజేస్తుందన్నారు. ప్రేమ, శాంతి,సామరస్యాలను పెంపొందించే రంజాన్ విలువలను ఈ నెలకే పరిమితం చేయకుండా ఏడాదంతా,అలవరచుకుంటే జీవతం ప్రకాశవంతమౌతుందని వారు సూచించారు. ప్రత్యేక నమాజు,అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు పండుగ శుభా కాంక్షలు తెలుపుకున్నారు.

**హాజరైన నేతలు..**

ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభా కాంక్షలు తెలుపేందుకు పలు పార్టీల నేతలు ఈద్గా ఆవరణకు చేరుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు భువనగిరి లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిలు నమాజు అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా బిఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థి క్యామ మల్లేష్ తో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఈద్గా వద్ద ముస్లిం సోదరు లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కుల మతాల కతీతంగా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం మైనారిటీ వెల్ఫర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రంజాన్

మొదటి పేజీ తరువాయి...

ఆహ్వానించి స్వీట్లు, బిర్యానీలతో ఆనందోత్సవాల మధ్య వేడుకగా జరుపుకున్నారు.

**పలు ఈద్గాల వద్ద ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ :**

రంజాన్ పర్వదినం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్) మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ కబరస్థాన్ నందు, అవంతీపురం ఈద్గా నందు ముస్లిం లతో కలిసి ప్రార్థనలలో పాల్గొన్నారు. రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నమాజ్ కి వచ్చిన వారికి మజ్జిగ ప్యాకెట్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పర్వదినాన ముస్లింలతో కలిసి ప్రార్థనలు జేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ప్రతిఒక్కరూ అల్లా ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.తన విజయంలో మిర్యాలగూడ ముస్లిం సోదరుల పాత్ర కీలకం అని అన్నారు.అందరం ఇలాగే సోదర భావంతో కలిసికట్టుగా ఉంటూ మిర్యాలగూడని అభివృద్ధి చేద్దాం అని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం



## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ని పురస్కరించుకొని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మద్దిమడుగు బిక్షపతి, ఉపాధ్యక్షుడు యేకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఎందరికో ఆదర్శనీయమని, అంటరానితనాన్ని రూపుమాపడం కోసం, అణగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహిళలకు విద్య అవసరమని తన సతీమణి అయినా సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది మహిళలకు విద్య అవకాశాలు కల్పించారాని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమ సమాజం కోసం తన జీవితాంతం కృషి చేశాడని కొనియాడారు. ప్రతి ఒక్కరు పూలే మహనీయుని ఆశయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ , జాలే నరసింహారెడ్డి, కొండమల్లేపల్లిపి.ఎ.సిఎ.స్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, కొండ మల్లేపల్లి మండల జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, ఎంపిటిసి రామవాత్ జగన్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మండల అధ్యక్షులు మంగ్య నాయక్,మాజీ సర్పంచ్ లు కుంభం శ్రీనివాస్ గౌడ్, అందుగుల ముత్యాలు , లాలు నాయక్ మాడుగుల యాదగిరి, లలితా భీమ్ సింగ్, రాములు,పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, గంధం సురేష్ ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని మాధవరెడ్డి, పెద్ది శెట్టి సుధాకర్, అందుగుల లింగయ్య, కోట్ల జగదీష్ ,వరికుప్పల శ్రీను, బూడిద మల్లేష్ , ఊరే నరేష్, ధనంజయ,బుడిగ శంకర్ గౌడ్ ,అనిల్, రతన్ లాల్, మోహన్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

కోదాడ టౌన్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ పరిధిలోని సాలార్జంగ్ పేట ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీలహావైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు, నాయకులు సిహెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి. రామారావు, పార.సీతయ్య, కౌన్సిలర్ గంధం. గిరి సైదా నాయక్ సిపిఎం నాయకులు ముత్యాలుహా ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో అందరూ సుభిక్షంగా ఉండాలనిహాఆకాంక్షించారు.

# ఘనంగా రంజాన్ పండుగ

## చిలుకూరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

చిలుకూరు : ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో గురువారం రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. చిలుకూరు, బేతవోలు తదితర ఈద్గాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రన్ని ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్

కొండమల్లేపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కోట్ల జగదీష్,పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి కోట్ల జగదీష్ మరియు నరందాస్ పవన్ లను అభినందించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ ప్రజలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.



మొదటి రోజు చలివేంద్ర కేంద్రాల్లో వచ్చే ప్రజల సౌకర్యార్థం చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి పి.ఎ.సిఎ.స్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మండల జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, ఎంపిటిసి రామావాత్ జగన్ నాయక్, యువజన మండల అధ్యక్షులు మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల ప్రగడ అనురాధను పరామర్శించిన ఎమ్మెల్యే మందుల

తుంగతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): పితృ వియోగంతో బాధలో ఉన్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పరామర్శించారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలోని ఆమె నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే మందుల రాపోలు నరసయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాపోలు నరసయ్య బుధవారం మరణించిన విషయం తెలిసిందే. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, మద్దిరాల మండల అధ్యక్షులు అవిల మల్లు యాదవ్, రాంబాబు యాదవ్ తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





# ఘనంగా రంజాన్ వేడుకలు

కోదాడ టౌన్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): రంజాన్ పండుగ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలుగ జేయాలని కోదాడ పెద్ద మసీదు ఇమాం మౌలానా అబ్దుల్ ఖాద్రి రషాదీ అన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా సాలర్జంగ్ పేట



ఈద్గా లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి మాట్లాడారు.రంజాన్ లో పాటించిన నైతిక జీవనం కొనసాగించాలని కోరారు. అల్లా దీవెనల తోనే రంజాన్ మాస ఉపవాస దీక్షలు విజయ వంతం అయ్యాయన్నారు. ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాబు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి, హమీద్ మౌలానా, కౌన్సిలర్లు మథర్ సాహెబ్,షఫీ, షాబుద్దిన్ మైనార్టీ నాయకులు అల్తాఫ్‌హా హుస్సేన్,బాజాన్ ,నయీామ్, ఖాజమైనోద్దీన్,బాగ్దాద్, బాషమియా, ఎజాజ్,ముస్తఫా, శంమీ , బాబా,మాజారోద్దీన్, తదితరులు పాల్గొన్నారు..

# బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



కోదాడ టౌన్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి): రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2000 మంది పేదలకు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేసినట్లు బాబు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి తెలిపారు. గత పది సంవత్సరాలుగా బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ తో పాటు నీటి ఎద్దడి నివారణకు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా బోరు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రంజాన్ మాసం మొత్తం పేదలకు అనేక సహాయ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా విద్యా, వైద్యం నిత్యవసరాలు కనీస అవసరాలు తీర్చడమే బాబు చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యంగా పేర్కొన్నారు



# ఘనంగా పోచంపల్లిలో రంజాన్ వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ముస్లింలు నమాజు**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని స్థానిక ఈద్గా వద్ద ముస్లింలు ఈద్–ఉల్–ఫితర్ ( రంజాన్ పండుగ)ను అత్యంత భక్తిశ్రద్ధలతో నమాజు నిర్వహించారు. ఈ సందర్భంగా మదీనా మసీద్ ఇమామ్ ముఫ్తి అబ్దుల్ సమద్ దివ్య ఖురాన్ లోని బోధనలు వినిపించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని సమాజంలో నిరుపేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. అలాగే ముస్లింలు ఫిత్రా, జకాత్ దానాలు చేశారు. అనంతరం ఒకరి ఒకరు





ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుతుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ షరీఫ్, మహమ్మద్ ఆరిపుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు, జహంగీర్, సయ్యద్ ఎజాస్, సయ్యద్ అబ్బాస్, నదిమ్, అబ్దుల్ రహీం, అజీజ్, హైమద్, అన్వర్, వహీద్, ఫర్హాద్, జమీల్, జహంగీర్, జానీ, ఇక్బాల్, గాలిబ్ సాబ్, సలీం, కమల్, బాబా, అఫ్జల్, హసన్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.



## పూలే మార్గం సదా అనుసరణీయం – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 11, ( ప్రజా జ్యోతి ): మహాత్మ జ్యోతిబాపూలే చూపిన మార్గం సదా అనుసరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.పూలే 198వ జయంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఎంతగానో కృషిచేసిన నాయకుడని,అంటరానితనాన్ని,వివక్షతని ఎదిరించి బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సమాన న్యాయం జరగాలని ఎంతగానో పోరాడిన ధీరుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పూలే చూపిన బాటలో నడవాలని ఆయన కోరారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొదిల శ్రీనివాస్, స్కైలాబ్ నాయక్, తమ్మడబోయిన అర్జున్, గాయం ఉపేందర్ రెడ్డి, బసవయ్య గౌడ్, ఆర్లపూడి శ్రీనివాస్, పోల గాని వెంకటేష్ గౌడ్, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్,అనిల్ కుమార్,నరేష్,గంగాధర్ , అంజి ,రాము తదితరులు పాల్గొన్నారు.

## చేతికోచ్చిన మామిడి తోట అగ్నిపాలు

నడిగూడెం, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి ): నడిగూడెం మండలం, రామాపురం గ్రామానికి చెందిన కుక్కడపు వెంకటేశ్వరరావుకు చెందిన మామిడి తోటలో గుర్తుతెలి యని వ్యక్తులు నిప్పు అంటించటంతో బోరు ,పైపులు, స్టార్టరు పెట్టె , టేకు, మామిడి చెట్లు , కరెంటు వైర్లు , మడత పైపు,పూర్తిగా కాలి ,50 వేల వరకు నష్టం వాటిల్లిం ది. ఇట్టి విషయాన్ని నడిగూడెం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసి నట్లు రైతు వెంకటేశ్వరరావు తెలిపారు. పకృతి వైపరీ త్యాలతో నష్టపోయిన రైతులకు పంటల బీమా వర్తింపజేసి పరిహారం అందించాలని పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, కోరారు. గురు వారం ప్రమాదవశాత్తు,కాలిన మామిడి తోటను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు కుక్కడ పు వెంకటేశ్వరరావు, విప్పల నాగిరెడ్డి, చి ధిరాల కోటిరెడ్డి, మేండే రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నడిగూడెం, ఏప్రిల్ 11 ,ప్రజా జ్యోతి: మండల వ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేకల వీరబాబు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక సమాజం ఏర్పాటు చేశాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఏకైక వ్యక్తి పూలే అన్నారు భవిష్యత్తులో



భావితరాలకు గొప్ప మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి గుండు శ్రీనివాస్ జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ సిపిఎం సీనియర్ నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ బిఎస్పి కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు నియోజకవర్గ కోశాధికారి పాతకోట్ల శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు మేకల గంగరాజు, నాయకులు కంభంపాటి శ్రీను గుండు విజయ రామారావు పి ఈటి లు గుండు శ్రీధర్ పాతకోట్ల ప్రకాష్ యువజన నాయకులు దున్న దినేష్ గంటపంగు విజయ్, పందిటి నవీన్ కుమార్, ఎద్దు రమేష్ రేపాకుల సందీప్ దున్న చింటూ తదితరులు పాల్గొన్నారు...

## సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి) : జ్యోతిరావు పూలే ప్రముఖ సంఘ సంస్కర్త సామాజిక విప్లవ కారుడు, సంఘసంస్కర్త అని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో , మల్లారెడ్డి గూడెం గ్రామంలో గురువారం జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. మల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆయన విగ్రహానికి, మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలలో చైతన్యం కోసం పోరాడారని తెలిపారు. మహిళలు చదువుకోవాలని, మూఢ నమ్మకాలను వదిలేయా లని, వారి అభ్యున్నతి కోసం ఎంతో పాటు పడ్డార ని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయ కులు ఉప్పల లింగస్వామి, మందుగుల బాలకృష్ణ, సూరపల్లి శివాజీ, బొల్లేపల్లి లక్ష్మణ్ ,కొప్పు రామకృష్ణ, చెరుకు సత్తెమ్మ, కొండేటి నరసింహ, ఉప్పల వెంకటేష్, పాశం రాములు, తెలంగాణ బిక్షం, రాసాల వెంకటేష్, రాసాల యాదయ్య, కొత్త భాను, కొల్లూరి నవీన్, సిద్ధగోని శ్రీనివాస్, చిలివేరు సైదులు, మోగుదాల ప్రదీప్, వినుకొండ శీను, పానుగోతు తరుణ్ ,వీరమల్ల రామకృష్ణ, చరణ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది గురి చేస్తే కఠిన చర్యలు... అడిషనల్ కలెక్టర్ లక్ష్మి

కోదాడ టౌన్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా మిల్లులకు వచ్చే ధాన్యం త్వరగా దించుకోవాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లక్ష్మి అన్నారు.కోదాడ పట్టణ పరిధిలోని తమ్మరబండ పాలెం, కొమరబండ గ్రామాల్లో రైస్ మిల్లులను అడిషనల్ కలెక్టర్ బిఎస్ లక్ష్మి గురువారం ఆక స్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లపై పలు సూచనలు చేశారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాల న్నారు. తూకలలో ఎటువంటి తేడా రావద్దని తెలిపారు రైతులు. ధాన్యం మధ్య దళారులకు అన్ని మోసపోవద్దని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులబడిన సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, కోదాడ తహసిల్దార్ సాయి గౌడ,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజా జ్యోతి ): సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో గురువారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధారణకు పూలే కృషచేసారన్నారు, సమాజంలో సగభాగమైన మహిళలు అభివృద్ధి చెందకుండా సమాజం అభివృద్ధి చెందదని భావించారు, అందుకే స్త్రీలు విద్యావంతులు కావాలని భావించి దేశంలో తొలి బాలిక పాఠశాలను ప్రారంభించారు. అన్నారు, సత్యాశోదనా మండలి ఏర్పాటు చేసి ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకయ్యారన్నారు, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు తిరందాసు వేణుగోపాలరావు, బీసీ యువజన సంఘం నాయకులు దోనేటి అశోక్, రంజిత్ యాదవ్,



దోనేటి శేఖర్, నక్క నాగరాజు, బంటు సైదులు, ఈశ్వర్ సాయి, కోయిల్కర్ నర్సింగ్, సత్యం, జశ్వంత్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం,ఎస్సీ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో...:- మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం, ఎస్సీ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దైద సత్యం, కత్తుల సూర్యనారాయణ, ఉబ్బపల్లి కాశయ్య, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పెరుమళ్ళ కుమారి, డివిజన్ కన్వీనర్ దైద శ్రీనివాస్,పట్టణ కన్వీనర్ కోట విజయ్, ఉబ్బపల్లి భాస్కర్,కే నాగరాజ్,నాగేందర్,ఎన్ నరేష్,ఏ



సందీప్,శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. టి టిడిపి ఆధ్వర్యంలో...:- మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా తెలంగాణ టిడిపి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు,పట్టణ కన్వీనర్ వడ్డే బోయిన శ్రీనివాస్,నసీరుద్దీన్ బాబా,ఉప్పలపాటి గోపాలకృష్ణ,గంధం శ్రీనివాస్,ఏచూరి అనంత రాములు,మచ్చ సైదులు,పోగుల సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**చిలుకూరు తహసిల్దార్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటం కు పూలమాల వేస్తున్న తహసిల్దార్, సిబ్బంది**

చిలుకూరు : ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): సంఘ సేవకుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని గురువారం చిలుకూరు మండల పరిషత్ తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని సమాజసేవ చేయాలని సూచించారు. అనంతరం ఆయన చిత్రపటంకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు, డీటి కరుణ శ్రీ, సీనియర్ అసిస్టెంట్ శైలజ, ఆర్ఐ సీతయ్య, వీరన్న, మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వ దిన వేడుకలు

హాలియా,ఏప్రిల్11(ప్రజా జ్యోతి) : క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనే రమదాన్ మాసం.చిన్న పెద్ద తారతమ్యం లేకుండా జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగను హాలియా మున్సిపాలిటీ పరిధిలోని హాలియా,ఇబ్రహీం పేట ఈద్గా లో రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు సామూహికముగా చేశారు.పవిత్ర రంజాన్ మాసం బుదవారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించడంతో గురువారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హాలియా మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి ఇబ్రహీంపేట ఈద్గా కు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని అలాయి బలాయి తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ అక్బర్ ఖాన్,బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, మహిమూద్,అన్వర్,ఇక్బాల్, ఇబ్రహీం ఖాన్,షేక్ గౌస్,చాపల శ్రీనివాస్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## హెూం గార్డు సైదులు ఆకస్మిక మృతి - సంతాపం తెలిపిన అధికారులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 11, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే హెూమ్ గార్డ్ సైదులు(52) హై బీపీ తో బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి గురువారం మృత్యువాత పడ్డాడు.మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న జిల్లా హెూమ్ గార్డ్స్ ఇన్చార్జి ఆర్. ఐ. నరేష్, మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ సుధాకర్ లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. అంత్యక్రియల ఖర్చులకు ప్రభుత్వం తరుపున నగదు అందజేశారు.ఈకార్యక్రమములో వన్ టౌన్ఎస్. ఐ. లు శ్రీను నాయక్,శేఖర్, హెడ్ కానిస్టేబుల్ రాధ కృష్ణ, హెూమ్ గార్డ్స్ సంఘం నాయకులు కోడిరెక్క కిరణ్, రషీద్,రామ్ కుమార్, శ్రీను, కొండల్, లింగయ్య, సాయిరెడ్డి,గోపి, వెంకన్న,రాంజీ,స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



## సంస్థాన్ నారాయణపురం మండలంలో... రంజాన్ ఉత్సవాలు

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా గురువారం ముస్లింలు రంజాన్ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గత 41 రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు గురువారం దీక్షలను విరమించి పండగను జరుపుకున్నారు. నూతన బట్టలను అలంకరించి ఈద్గాలు



,మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలో మహబూబియా మసీద్, చిన్న మసీద్, ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వేల్ గ్రామంలోనీ మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. అలాగే జనగాం, వావిళ్ళపల్లి, గుడిమల్కాపురం ,పుట్టపాక, కాషగూడెం గ్రామాలలోని మసీదుల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ ఉత్సవాలను జరుపుకున్నారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఎండి గౌసుద్దీన్ కొరైసి ,ఎండి రహీం షరీఫ్, ఎస్ కే బడే సాబ్, షబ్బీర్ అలీ, నిజాముద్దీన్, అబ్దుల్ భారీ, అల్తాఫ, మజార్ ,నజ్జు, అబ్బో, మసూద్, అడ్డు, రియాల్ షరీఫ్, ఈసా కావ్ , అమీర్, సల్మాన్, ఫెరోజ్, హైమద్ అలీ, హుస్సేన్, సర్వేల్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ ,ఎస్కే షమీం, హుస్సేన్ బాబా, చిన్న బాబా, ఏ కే బాల్ ,జమాల్, సోయల్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): గురువారం వెబ్బ్ కాన్ఫరేన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలపై జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,పి డి డిఆర్ డి ఏ,డిఎస్ఓ, డిఎం అగ్రికల్చరల్,పౌరసరఫరాలు,డిస్టిక్ కోపరేటివ్ ఆఫీస్,పిడి మెప్మా,ఏపీఎం లతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా టార్పాలిన్, మార్చరైజింగ్ మీటర్,కాంటాలు ఉండాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదు అని,రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు రవాణా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అకాల వర్షాలు వచ్చే



అవకాశాలు ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.మిల్లులకు కేటాయించిన ధాన్యం కంటే అధికంగా పంపినచో సెంట్రల్ ఇన్చార్జి పై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.అధికారులు రైస్ మిల్లులను తనిఖీలు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల నాణ్యతను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పి డి ఆర్ డి ఏ మసూద్ రాజు,జెడ్పిసిఈఓ వివి అప్పారావు,పౌరసరఫరాల అధికారి మేహన్ బాబు,డి యస్ ఓ పద్మ,టిడిపి ఏపీఎంలు,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మదరసా మేరాజుల్ ఉలూమ్‌లో రంజాన్ వేడుకలు

నాంపల్లి,ఏప్రిల్,12(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలో గురువారం స్థానిక మైనారిటీ సోదరులు గత 30 రోజులుగా పవిత్రమైన ఉపవాస దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా గురువారం మదరసా మేరాజుల్ ఉలూమ్ అనాథ పేద విద్యార్థులు, అలాగే ఉపాధ్యాయులు ఈద్ ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ షంషీర్ మాట్లాడుతూ... పవిత్రమైన రంజాన్ పర్వదినం మనందరిలో సోదరుభావాన్ని పెంపొందించి మనలో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు. రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె చాంద్ పాషా, దస్తగిరి, మదరసా మేరాజుల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాంపల్లి చైర్మన్ డాక్టర్ శంషీర్ మండల ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ళు అందజేత

మిర్యాలగూడ, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవి గ్రాండ్ లో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐదుగురు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. బాలిక సాధికారిత కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలకు చెందిన పేద విద్యార్థులకు సైకిల్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలోరోటరీ క్లబ్ డిస్టిక్ గవర్నర్ శంకర్ రెడ్డి,



అసిస్టెంట్ గవర్నర్ శంకర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రోటరీ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు సుబ్రహ్మణ్యం,రేపాల అంతయ్య,సభ్యులు గౌరు దయాకర్, రంగా హరినాథ్, ఉమా శేఖర్, రామారావు,మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

నాగారం ఏప్రిల్ 11. ప్రజా జ్యోతి: పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం గురువారం నాగారం మండలం కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్ సందర్భంగా ఉదయాన్నే ముస్లిం సోదరులంతా ఈ దర్గాకు చేరుకొని పవిత్ర ప్రార్థనలు జరుపుకున్నారు. అనంతరం ఒక్కరి కొరకు అలాయ్ బలై చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పరుక్ మోల్ సబ్. చాంద్. మసీద్ హెడ్ ఖదీర్ బాయ్. హకీమ్. పాషా. జలాల్. సయ్యద్ జలాల్ మియా. గోరె పాషా. టెంట్ హౌస్ పాష. ఇస్మాయిల్ పాష. పాషా బాయ్. నజీర్. ఇమ్రాన్. అజరుద్దీన్. నసీర్. ముస్తఫా. మస్తాన్ భాయ్. ఇమ్రాన్. తదితరులు పాల్గొన్నారు



# మగువల వస్త్ర ప్రపంచం నూతన షాప్ ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



కొండమల్లేపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లిమండల కేంద్రంలోని విష్ణు కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన మగువల వస్త్ర ప్రపంచం ( మగువాస్ వరల్డ్) షాప్ ను ప్రారంభించి యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వస్త్రలను,సరసమైన ధరలకు అందిస్తూ కొండమల్లెపల్లి ,దేవరకొండ ప్రజల మన్నన పొందాలని షాప్ యజమానికి సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ , జాలే నరసింహారెడ్డి, కొండమల్లేపల్లి పి.ఎ.సి.ఎ.స్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, దేవేందర్ నాయక్, కొండమల్లేపల్లి మండల జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, ఎంపిటిసి రామవాత్ జగన్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మండల అధ్యక్షులు మంగ్య నాయక్,మాజీ సర్పంచ్ లు కుంభం శ్రీనివాస్ గౌడ్, అందుగుల ముత్యాలు , లాలు నాయక్ మాడుగుల యాదగిరి, లలితా భీమ్ సింగ్, రాములు,పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, గంధం సురేష్ ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని మాధవరెడ్డి, పెద్ది శెట్టి సుధాకర్, అందుగుల లింగయ్య, కోట్ల జగదీష్ ,వరికుప్పల శ్రీను, బూడిద మల్లేష్ , ఊరే నరేష్, ధనంజయ,బుడిగ శంకర్ గౌడ్ ,అనిల్, రతన్ లాల్, మోహన్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వ దిన వేడుకలు



హాలియా,ఏప్రిల్11(ప్రజా జ్యోతి) : క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనే రమదాన్ మాసం.చిన్న పెద్ద తారతమ్యం లేకుండా జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగను హాలియా మున్సిపాలిటీ పరిధిలోని హాలియా,ఇబ్రహీం పేట ఈద్గా లో రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు సామూహికముగా చేశారు.పవిత్ర రంజాన్ మాసం బుదవారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించడంతో గురువారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హాలియా మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి ఇబ్రహీంపేట ఈద్గా కు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని అలాయి బలాయి తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ అక్బర్ ఖాన్,బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, మహిమూద్,అన్వర్,ఇక్బాల్, ఇబ్రహీం ఖాన్,షేక్ గౌస్,చాపల శ్రీనివాస్,లింగాల ప్రభాకర్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలంలో మూడు కేంద్రాలలో ఆరబోసున ధాన్యం




రాజపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)రాజపేట మండలంలోని మూడు ఐకెపి కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించేందుకు తమ ధాన్యాన్ని ఆరబోశారు. మొత్తం మండలంలో 17 కేంద్రాలను ఈనెల 5వ తేదీన ప్రారంభించగా, మండలంలోని రాజాపేట సోమవారం నేమిల గ్రామాలలో మొత్తం 38 రైతుల పంట ధాన్యాన్ని ఆరబోశారు. వరి కోతలు ఇంకా పూర్తి కాకపోవడంతో కేంద్రాలకు దాన్యం రావడం లేదు. ప్రతి కేంద్రానికి 10,000 గన్ని సంచులు రానున్నాయి. ఈనెల 25వ తేదీ నుండి రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు ఐకెపి కేంద్రం నిర్వాహకులు తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద నిబంధనలతో కూడిన బ్యానర్ల ఏర్పాటు కూడా చేసినట్లు అధికారులు చెప్పారు.




## కాంగ్రెస్ నాయకుడు దండా శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 11, ( ప్రజాజ్యోతి ): కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన సీనియర్ నాయకుడు దండ శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధన కోసం పని చేద్దామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )అన్నారు.శ్రీనివాస్ రెడ్డి18వ వర్ధంతి సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దండ శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ నాయకుడిగా శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించారని వారి రాజకీయ ప్రస్థానం ఎంతోమందికి ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# నాటి రైతాంగ పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకం

**కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవంలో**

**జూలకంటి**




మిర్యాలగూడ, ఏప్రిల్ 11, ( ప్రజా జ్యోతి ): భారత స్వాతంత్రానికి ముందు జరిగిన రైతాంగ పోరాటం నేటికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ జాతీయ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సంఘ్ రైతాంగ సమస్యల పై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిపారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, దున్నేవారికే భూమి అనే నినాదంతో పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఆ పోరాటంలో 80 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు నాటి నుంచి నేటి వరకు రైతన్న సమస్యలపై సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమం చేశారని తెలిపారు. నాటి ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో రైతాంగ ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఒకే దేశం ఒకే మతం ఒకే ఆహారం ఒకే సాంప్రదాయం ఉండాలని కోరుకుంటున్నారని మోదీని మళ్లీ గెలిపిస్తే రాజ్యాంగం రద్దు అవుతుందని చెప్పారు. బిజెపిని ఓడించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధం కావాలని కోరారు. బిజెపి ప్రభుత్వంలో పేద ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పు సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. బిజెపిని ఓడించేందుకు అన్ని పక్షాలు ఏకం అయ్యాయని, అన్ని వర్గాల ప్రజలు కూడా చైతన్యవంతులై మోదీని గద్దె దించాలని కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని కోరారు. వామపక్ష అభ్యుదయ భావాలు కలిగిన నాయకులను గెలిపించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధికంగా గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, గోవింద్ రెడ్డి, చౌగాని వెంకన్న, కోటి రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలేకు నివాళలర్పించిన ప్రభుత్వ విప్

**జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.**

ఆలేరు, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి): మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి పురస్కరించుకొని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులు అర్పించారు. రంజాన్ పురస్కరించుకొని ు విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు బస్టాండ్ సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి అయిన పూలే నిత్య స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, జనగామ ఉపేందర్ రెడ్డి, పాము అనిత, కూళ్ళ నరసింహులు, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

నార్కట్ పల్లి ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అమ్మనబోలు వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ తగిన సమాచారంతో పట్టుకున్నారు. గురువారం మండలంలోని వివరాల్లోకి వెళ్లినట్లయితే అమ్మనబోలు గ్రామం నుండి గురువారం మధ్యాహ్నం ఇసుక ట్రాక్టర్ నార్కట్పల్లికి తరలిస్తుండగా అమ్మనబోలు చౌరస్తా వద్ద తనిఖీల్లో భాగంగా పట్టణ ఎస్సై అంతిరెడ్డి, డ్యాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని మీడియాకు తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి ) మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని ఆయన తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపాయని, అవన్నీ ప్రస్తుతం గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయని ఆయన తెలిపారు.

## నెమల గ్రామ ఓటర్ల పేరుతో వెలసిన ప్లెక్సీలు




రాజాపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలంలోని నమిల గ్రామ ఓటర్ల పేరుతో వెలిసిన ప్లెక్సీ జిల్లావ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణీయంగా, సోషల్ మీడియాలో చర్చగా మారింది. గురువారం అట్టి ప్లెక్సీని సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అనేకమంది ప్రశంసలు పొందింది. " మాకు పనికిమాలిన ఉచిత పథకాలు వద్దు", "దేశ భద్రత కోసం సిఏఏ, ఎన్ఆర్సి అమలు చేయాలి " "సనాతన ధర్మ రక్షణకు హిందూ ఆలయాల రక్షణ కోసం హిందూ ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలి", "బలవంతపు మత మార్పిడి నిరోధక చట్టం కావాలి", "అన్నదాతల ఆత్మహత్యలు లేని వ్యవసాయ విధానాలు కావాలి", "గోవధ నిషేధ చట్టం అమలు జరిగేలా చేయాలి", ఇవి ఇచ్చేటట్లు అయితేనే మా గ్రామానికి ఓట్లు అడగడానికి రండి అంటూ నమిల గ్రామ ఓటర్ల పేరున ప్లెక్సీని గ్రామంలో ఏర్పాటు చేశారు.



## చల్లూరులో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బొంత సుధాకర్

రాజాపేట, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) : రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ఇస్లాం నగర్ కాలనీ మజీద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు 2500 వందల రూపాయలు మజీద్ కు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజాపేట మండల ఓ బి సి సెల్ అధ్యక్షుడు బొంత సుధాకర్, భీమగాని బాల నరసింహ, గుంటి భగవంతు, మునిగడుప కనకయ్య, సాగ నవీన్, బొడ్డు సురేష్, నంగునూరు మణికాంత్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సైదులు తదితరులు పాల్గొన్నారు. గుంటి భగవంతు 50 కేజీల బియ్యం అందించారు.

## పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ బాధ్యతల నుండి తప్పుకుంటున్న మండల పార్టీ అధ్యక్షులు

రాజాపేట, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) : రాజాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల ప్రచార బాధ్యతలు నుండి తప్పుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి లిఖితపూర్వకంగా లేఖను గురువారం పంపించారు. ఈనెల 15వ, తేదీన గుండె బైపాస్ సర్జరీ ఉన్న కారణంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తన స్థానంలో వేరే వారిని నియమించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు

నాంపల్లి,ఏప్రిల్,11(ప్రజాజ్యోతి):ముస్లింల పవిత్ర పర్వదినం రంజాన్ పండుగ సందర్భంగా నాంపల్లి మండల పరిధిలోని నేవిల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ముస్లింల ప్రార్థనా మందిర స్థలం కబరస్తాను వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత 30 రోజులూగా పవిత్రమైన ఉపవాస దీక్షలు చేపట్టారు.అనంతరం గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మత పెద్దలతో కలిసి రంజాన్ వేల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాని వేడుకున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ముస్లిం కుటుంబాలంతా త్వరలోనే కబరస్తాను నిర్మాణం జరుపుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మత పెద్దలతో కలిసి నమాజ్ ప్రార్థనలు చేసుకొని రంజాన్ పండుగని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సహోదరులు మాట్లాడుతూ ప్రతి ముస్లిం ఉపవాస దీక్షలు చేసి పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ అని అన్నారు. పవిత్రమైన



రంజాన్ పండుగ సోదర భావాన్ని పెంపొందిస్తుందన్నారు. శాంతి, కరుణ, దయ,జాలి రంజాన్ కు ప్రతిరూపం అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇస్మాయిల్, ఖాదర్, సలావుద్దీన్, సైదులు, రంజాన్, లతీఫ్, ఇమామ్, ఖాసిం, మధార్, ఉస్సేని, శాబోద్దీన్, సోను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవూర లోని మహానీయుల విగ్రహాల జయంతి

**బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి**



పెద్దవూర ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి) పెద్దవూర మండల కేంద్రంలోని గురువారం మహా నాయకుల విగ్రహాల కూడలిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విగ్రహాల నిర్మాణం వ్యవస్థాపకులు పులిమాల కృష్ణారావు గారి ఆధ్వర్యంలో విగ్రహాల కమిటీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘసంస్కర్త సామాజిక సేవకుడు బుసిరెడ్డి పాండురంగారెడ్డిగ వచ్చి పూలే గారికి నివాళులర్పించడం జరిగింది.వారు మాట్లాడుతూ మహానుభావులు పూలే, అంబేద్కర్,మరియు జగ్జీవన్ గారు వీరి యొక్క ఆశయాలకు వాళ్ల యొక్క ఆలోచన విధానాలతో నేను సేవ చేస్తున్నాను. ఎంతోమంది మహానుభావుల ఆలోచన విధానాలు నన్ను ఈ సేవా కార్యక్రమాలు చేసే విధంగా నాకు ఈ ఆలోచన ప్రతి ఒక్క పేదవారికి కులమతాలకు అతీతంగా నేను ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నా అని మహా నాయకులని స్మరించికున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ బుడిగపాక లక్ష్మయ్య,బి, విద్యాసాగర్, కే ముత్యాలు, బి వెంకటేశ్వర్లు, కే పరమేశ్, టి శ్రీను, డి మల్లయ్య, డి నాగార్జున, బి ప్రసాద్,ఎం వెంకటేశ్వర్లు, ఏ సత్యనారాయణ, వి ప్రభాకర్, పి అంజి,సక్కా నాయక్, బ్రహ్మాచారి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ గడ్డ ఇక బీజేపీ అడ్డ

**కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలకు స్వస్తి పలకాలి**

**బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**

హుజూర్ నగర్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): నల్లగొండ గడ్డ ఇకనుండి బీజేపీ అడ్డ అని బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో బీజేపీ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి తో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచార వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం ప్రగతిపథంలో నడవాలంటే మోడీ నాయకత్వం మళ్ళీ రావాలని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ గడ్డపై కషాయం జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలకు నల్లగొండ జిల్లా అడ్డగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, నియోజకవర్గ కన్వీనర్ అంబళ్ళ నరేష్, అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, వీరబాబు, బాల వెంకటేశ్వర్లు , నరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాటశాలల పనులు పూర్తి చేయాలి

**ప్రభుత్వ బడుల బలోపేతానికి అమ్మ ఆదర్శ కమిటీలు.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు.**




సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులను క్షేత్రస్థాయిలో గుర్తించి పనులు మొదలుపెట్టాలని కలెక్టర్ ఎస్.వెంకటరావు



ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు వద్ద ఉన్న జెడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో జరుగుతున్నా అమ్మ ఆదర్శ పాటశాల పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపిక చేసిన స్కూల్ లలో విద్యుత్,తాగునీటి సరఫరా,టాయిలెట్ల మరమ్మత్తు ఇతర చేపట్టాల్సిన పనులను కమిటీ సభ్యులు,స్కూల్ హెచ్ఎం ఇతర అధికారులు కలిసి పరిశీలించాలని సూచించారు.ఆయా పనులను స్కూల్స్ ప్రారంభం అయ్యే లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పనులపై ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో తాగునీరు,తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు,టాయిలెట్లు,విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని సూచించారు.ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.మే 31 లోగా మంజూరు అయిన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారి ప్రసాద్,ఆదికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు మున్సిపల్ చైర్మన్ ఘనంగా నివాళులు

ఆలేరు, మార్చి 11, (ప్రజాజ్యోతి): మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి పురస్కరించుకుని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆశాజ్యోతి, సంఘసంస్కర్త, మేధావి జ్యోతిరావు పూలే ఒకరు అని కొనియాడారు. జ్యోతిరావు పూలే మహిళా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, తన భార్య సావిత్రిబాయి పూలేను ఉన్నత చదువులు చదివించి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన గొప్ప మానవతావాది అని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో ఉన్నారంటే అది జ్యోతిరావు పూలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పో రెడ్డి శ్రీనివాస్, నాయకులు మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, జల్లి నరసింహులు, పత్తి వెంకటేష్, కందుల రామన్న, సారాబు సంతోష్ కుమార్, ఆలేరు రైతు విభాగం పట్టణ అధ్యక్షుడు జూకంటి ఉప్పలయ్య, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బెదరకోట దుర్గేష్, జూకంటి ఉప్పలయ్య, కొలనుపాక రాజయ్య, యువజన విభాగం నాయకులు చింటూ, కంసాని వెంకటేష్ తదితరులు ఉన్నారు.





## రంజాన్ సందర్భంగా పాత్రికేయుల అలయ్ బాలయ్

**పాత్రికేయుడు కుర్షిద్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పాత్రికేయులు.**

ఆలేరు, మార్చి 11, (ప్రజాజ్యోతి): పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా ప్రముఖ పాత్రికేయుడు, ఆలేరు మండల ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎండి కుర్షిద్ కు ఆలేరు మండల పాత్రికేయులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుర్షిద్ ఏర్పాటుచేసిన తేనేటి విందు ఏర్పాటు అనంతరం, ప్రేమ సేవా సదన్ ప్రతినిధి ఎండి బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అలయ్ బలయ్ (సహపంక్తి) భోజనం కార్యక్రమానికి పాత్రికేయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజకీయ మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు, ప్రేమ సేవాసదనం సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.


## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



నార్కట్ పల్లి ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తధానంతరం ఆయన చిత్రపటానికి ఎంపీపీసీ చిరుమర్తి యాదయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు రాధారపు బిక్షపతి, ఐత రాజు యాదయ్య, శ్రీను, చెరుకు పెద్దలు, సిపిఎం నాయకులు చింతపల్లి బయన్న, గుండె రవి, దైద నాగరాజ్, మంద పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో గడ్డి దగ్ధం

గరిడేపల్లి ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీరు లేక ఎండిపోయిన కూడా పశువులకు గడ్డి అయినా మిగిలింది అనే సంతోషం లేకుండా విద్యుద్ఘాతం తో గడ్డి దగ్ధం అయిన సంఘటన గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం మంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని తండా లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఓ రైతుకి చెందిన బోరు నుంచి 2 ఇండ్లుకి నీరు అందిస్తుంది.ఆ బోరు ఇటీవల సరిగా నీరు అందించకపోవడతో స్థానిక ఎలక్ట్రీషియన్ ఆయా బోరు కి డైరెక్ట్ కనెక్షన్ ఇచ్చాడన్నారు. కనెక్షన్ ఇచ్చే సమయంలో కనెక్షన్ సరిగా ఇవ్వకపోవడంతో వైర్ల నుంచి మంటలు చెలరేగి బోరు కి 200 మీటర్ల సమీపంలో ఉన్న గడ్డివాముల మీద పడి గడ్డి దగ్ధం అయిందన్నారు.వెంటనే గమనించిన స్థానికులు గ్రామ పంచాయతి ట్యాంకర్ తో సహాయంతో మంటలు ఆర్పుతూ,అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వచ్చి మంటలు అదుపు చేసినట్లు పేర్కొన్నారు.కాగా ఇందులో దరావత్ వెంకన్న కు చెందిన 5ఎకరాల,దరావత్ సఖ్య 10ఎకరాలు,దరావత్ అంజయ్య



4 ఎకరాలు, బాణోతు రామచంద్రు 3ఎకరాల కి సంబంధించిన గడ్డి పూర్తిగా దగ్ధం అయిందని అన్నారు.తాము నిల్వ చేసుకున్న గడ్డి పూర్తి గా దగ్ధం అయిందని,పశువులను అమ్ముకునే పరిస్థితి వచ్చిందని బాధితులు వాపోతున్నారు.

# నేడు కరెంట్‌కు అంతరాయం

మోతె ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి ): మోతె మండల పరిధిలోని పలు గ్రామల్లో కరెంట్ కు అంతరాయం జరుగుతుందని ఏ ఈ శాంతి అన్నారు . కుసుమంచి సబ్ స్టేషన్ నుంచి మామిళ్ళ గూడెం వచ్చే 33 కెవి లైన్ కింద చెట్లను తొలగించడం కారణంగా మండల పరిధిలోని మామిళ్ళగూడెం అన్నారిగూడెం, ఉర్లు గొండ లో 3 పేస్ కరెంట్ ఉదయం 6 గంటల 10 గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.కరెంట్ వినియోగదారులు రైతులు సహ సహకరించగలరని కోరారు.

# పేద దంపతులకు 25 కేజీల బియ్యం అందజేత

## దంపతులు ఇద్దరు వికలాంగులే

పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన కొప్పోలు గోపాచారి శోభ లకు గత నాలుగు సంవత్సరముల క్రితం వివాహం జరిగింది.వీరు ఇద్దరు వికలాంగులు అయినా ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ తో జీవనం గడుపుతున్నారు.వీరికి ఒక కూతురు ఉన్నది గత కొద్ది రోజుల క్రితం వికలాంగుడు కొప్పోలు గోపాచారి రోడ్డు దాటుతుండగా లారీ తగలడంతో కాలుకు తీవ్ర గాయం కావడంతో కుటుంబ జీవనం గడవడం చాలా కష్టంగా మారింది విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన నల్లపాటి నాగరాజు లింగమ్మ దంపతులు 25 కేజీల బియ్యం ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న ఈ కుటుంబానికి గ్రామములో పెద్దలు ప్రజలు సహకారం అందించాలని ఆ కుటుంబ సభ్యులు ప్రాదేయ పడుతున్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయలు సాధిద్దాం సమసమజాని నిర్మిద్దాం

## భారత భూషణ్ బిపిఎస్ పట్టణ అధ్యక్షుడు

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని చౌటుప్పల్ చౌరస్తా వద్ద బహుజన ప్రజాశక్తి పట్టణ అధ్యక్షులు భారత భూషణ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బిపిఎస్ రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ నోముల గణేష్ కొయ్యడ నరసింహా సారయ్య బాలయ్య చింతకింది రమేష్ హాజరై మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలు సాధిద్దాం సమసమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. స్త్రీల హక్కుల కోసం బడుగు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం ఎనలేని కృషి చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముషం మధు చేరాల లింగయ్య కొండమడుగు రాజు దబ్బికారి ప్రేమ్లాల్ దబ్బికారి హరికిషన్ చింతల ప్రకాష్ మంగళపల్లి శ్రీహరి మోటాపురం రవి పెద్దల నరసింహా కొండమడుగు ఎల్లస్వామి శివరాజు




రావుల అనిల్ బండిరాల సుశీల నోముల గణేశా లాలయ్య కొమ్ము జగన్ కుక్క దానయ్య కొండమడుగు మల్లేష్ దేవిగారి ధనుంజయ కొండమడుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## బిఆర్ఎస్ మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్



పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగను మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు సోదరీమణులు నమాజ్ చేశారు. ముస్లింల పవిత్ర పండుగైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ముస్లిం మైనారిటీ సోదర, సోదరీమణులకు పెన్ పహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతారం లో ప్రత్యేక ప్రార్థన లో పాల్గొన్న తర్వాత ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ పవిత్రతకు త్యాగానికి చిహ్నమని పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు. సేవా దృక్పథ, భక్తి ప్రవృతులు, సోదర భావాలు, మతసామరస్యాన్ని, చాటి చెప్పే ఈ పండుగను ముస్లిం సోదర,సోదరీమణులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్, షేక్ షరీఫ్, నాగిన్, ఉస్మాన్, బాజీ, సహిద్, షేక్ షాంద్, అక్బర్, గౌస్, భాష, జాని తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా రంజాన్ వేడుకలు

## సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

చింతలపాలెం ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :- మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగ వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. రంజాన్ ను పురస్కరించుకొని చింతలపాలెం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు నూతన



దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పరస్పరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి సిపిఎం పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి పగిల్లా లింగారెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన పూలే కూడా రైతు సమస్యలు వాటికి పరిష్కారాలపై అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని రైతుల స్థితిగతులపై పుస్తకం రాసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు లక్ష్మయ్య సిహెచ్ నరసింహ పాల్గొన్నారు.



# సోదర భావానికి ప్రతీక రంజాన్

హాలియా,ఏప్రిల్11(ప్రజా జ్యోతి) : ముస్లింల సోదర భావానికి ప్రతీక రంజాన్ పండుగని హాలియా మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లింల ప్రార్థన స్థలం ఈద్గా కు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనే రమదాన్ యొక్క ప్రత్యేకత అన్నారు.30 రోజుల కఠోర దీక్ష తరువాత జరుపుకునే గొప్ప పండుగని అన్నారు.ఈ కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,చెరుపల్లి ముత్యాలు, చాపల శ్రీనివాస్,నకిరేకంటి సైదులు మాదిగ మజాహర్ మోహినుద్దీన్, మహమ్మద్ బాబుద్దీన్,షేక్ అన్వర్, మహమ్మద్ నసీరుద్దీన్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

